


# అబ్బాయిలకు ధీటుగా అమ్మాయిలను చదివించండి

- మాజీ జడ్పీటీసీ వీర్ల కవిత– వెంకటేశ్వర్ రావు

**శెనార్తి మీడియా, రామడుగు :**

అబ్బాయిలకు ధీటుగా అమ్మాయిలను చదివిస్తే ఉన్నతంగా రాణిస్తారని మాజీ జడ్పీటీసీ వీర్ల కవిత– వెంకటేశ్వర్ రావు అన్నారు. రామడుగు మండలం వెలిచాల సరస్వతి హైస్కూల్లో 77వ రిపబ్లిక్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తల్లి దండ్రులు అబ్బాయి, అమ్మాయిని ఒకేలా చూడాలని, అమ్మాయిలపై వివక్ష చూ పవద్దన్నారు. అమ్మాయిలను అన్నిరంగాల్లో రాణించేలా ప్రోత్స హిం చాలని సూచించారు. కార్యక్రమంలో స్కూల్ కరస్పాండెంట్ ఉప్పుల శ్రీనివాస్, కో కరస్పాండెంట్ ఉప్పుల సత్యం, సర్పంచ్ వీర్ల నర్సింగ రావు, మాజీ సర్పంచులు వీర్ల రవీందర్ రావు, కాడె శంకర్, మాజీ ఎంపీటీసీ బండపెల్లి యాదగిరి, ఉపసర్పంచ్ ఎల్లమ్మల వసంత, రైతు సమన్వయ సమితి మాజీ జిల్లా సభ్యుడు వీర్ల సంజీవ్ రావు, జడ్పీ కో ఆప్షన్ మాజీ మెంబర్ శుక్రొద్దీన్, పూదరి తిరుపతి, చామనపల్లి రమేశ్, కల్లెపల్లి పరశురాం, వార్డు మెంబర్లు పాల్గొన్నారు.



# ఇసుక ట్రాక్టర్ పట్టివేత: ఒకరిపై కేసు

- ఎస్సై కె శేఖర్ రెడ్డి

**శెనార్తి మీడియా, శంకరపట్నం :** ప్రభుత్వ అనుమతులు లేకుండా ఇసుక అక్రమంగా రవాణా చేస్తున్న వ్యక్తిని కేశవపట్నం పోలీసులు సోమవారం అదుపులోకి తీసుకున్నారు. వీణవంక మండలం కోర్కల్ గ్రామానికి చెందిన పుదారి కృష్ణ ఇసుకన అక్రమంగా తరలిస్తుండగా, కేశవపట్నం శివారులో చేపట్టిన తనిఖీల్లో పట్టుకున్నారు. నిందితుడిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై కే శేఖర్ రెడ్డి తెలిపారు. ఇసుక అక్రమంగా తర లి చర్యలు తప్పవని స్పష్టం చేశారు.



# కురుమరత్న చిగుర్ల శ్రీనివాస్ కు మహాత్మా గాంధీ నేషనల్ సర్వీస్ అవార్డు

**శెనార్తి మీడియా, కరీంనగర్ :**

77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని కరీంనగర్ జిల్లా పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో జరిగిన అధికారిక వేడుకల్లో మహాత్మా గాంధీ నేషనల్ సర్వీస్ అవార్డు–2005ను కురుమరత్న చిగుర్ల శ్రీనివాస్ కురుమకు అందజేశారు. జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి చేతుల మీదుగా ఈ అవార్డును ప్రదానం చేశారు. గత 25 సంవత్సరాలుగా సమాజ సేవలో నిరం తరం కొనసాగుతున్న కృషిని గుర్తించి ఈ పురస్కారాన్ని అందజేశారు. కురుమ కులస్తుల అభ్యున్నతికి చేసిన సేవలు, గొర్రెల మేకల పెంపకదారులు, గొర్రెల కాపరుల సమస్యల పరిష్కారానికి చేసిన కృషి ముఖ్యంగా గుర్తింపునకు నోచుకుంది.



అదేవిధంగా బీసీ కుల సంఘాలలో గత 18 సంవత్సరాలుగా చేపట్టిన వివిధ ఉద్యమాలు, సేవా కార్యక్రమాలు ఈ అవార్డు ప్రదానానికి కారణమయ్యాయి. అవార్డు అందుకున్న సందర్భంగా జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి కురుమరత్న చిగుర్ల శ్రీనివాస్ కురుమను అభినందించారు. సమాజ హితానికి అంకితమైన సేవలు మరింత విస్తరించాలని ఆకాంక్షించారు.

# మొలంగూరు ఉన్నత పాఠశాలకు పూర్వ విద్యార్థుల విరాళం



**శెనార్తి మీడియా, శంకరపట్నం :**

మొలంగూరు ఉన్నత పాఠశాల పట్ల తమకున్న అనుబంధాన్ని చాటుకుంటూ 2005–06 ఎస్సెస్సీ బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఉదారత చూపారు. 77వ గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా సుమారు రూ.30 వేల విలువైన శబ్ద వ్యవస్థను పాఠశాలకు విరాళంగా అందజేశారు. బ్యాచ్ ప్రతినిధి, గ్రామ సర్పంచ్ పూద రి రాజు తన మిత్రులతో కలిసి ఈ పరిక రాలను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కంకణాల నీరజకు అప్పగించారు. ఈ సందర్భంగా పూదరి రాజు మాట్లాడుతూ పాఠశాలలో చదువుకుని స్థిరపడిన వారు తమ మాతృ సంస్థకు, గ్రామ అభివృద్ధికి సహకరించాలని పిలుపు నిచ్చారు. ప్రధానోపాధ్యా యు రాలు కంకణాల నీరజ పూర్వ విద్యార్థుల చొరవను అభినందిస్తూ, సర్పంచ్ రాజు చేసిన కృషిని ప్రశంసించారు.

**ఘనంగా గణతంత్ర వేడుకలు**

పాఠశాలలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఉత్సాహంగా నిర్వహించారు. విద్యార్థులు భారతమాత వేషధారణలో, వివిధ క్లబ్‌ల జెండాలతో నిర్వహించిన ప్రభాత భేరి ఆకట్టుకుంది. జిల్లా కేంద్రంలో జరిగిన పరేడ్‌లో పాఠశాల విద్యార్థి ముత్తు నూరి చరితేష్, గైడ్ టీచర్ బాబు పాల్గొన్నట్లు ప్రధానోపాధ్యాయురాలు తెలిపారు.

# వాడవాడలా రెపరెపలాడిన త్రివర్ణ పతాకం



జెండా ఎగురవేస్తున్న కేశవపట్నం తహసీల్దార్ సురేఖ



జెండా ఎగురవేస్తున్న కేశవపట్నం ఎస్సై శేఖర్ రెడ్డి ..



జెండా ఎగురవేస్తున్న శంకరపట్నం ఎంపీడీవో కృష్ణ ప్రసాద్



బీజేపీ శంకరపట్నం మండల ఏనుగుల అనిల్ ఆధ్వర్యంలో



శంకరపట్నం కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గోపగోని బసవయ్య ఆధ్వర్యంలో



బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గంట మైపాల్ ఆధ్వర్యంలో

వాడవాడలా రెపరెపలాడిన త్రివర్ణ పతాకంవాడవాడలా, వీధివీధినా త్రివర్ణ పతాకం రెపరెపలాడింది. 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని పట్టణాలు, గ్రామాలు దేశభక్తి నినాదాలతో మార్మోగాయి. ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థలు, పంచాయతీలు, సంఘాలు జాతీయ జెండా ఆవిష్కరణలతో పండుగ వాతావరణాన్ని సంతరించుకున్నాయి. దేశం కోసం త్యాగాలు చేసిన మహనీయులను స్మరిస్తూ ప్రజలు గణతంత్ర విలువలను మరోసారి గుర్తుచేసుకున్నారు



కన్నాపూర్ యాదవ సంఘం ఆధ్వర్యంలో



కన్నాపూర్ లో




టిడిపి నాయకుడు మోరే ప్రభాకర్ ఆధ్వర్యంలో..



మొలంగూర్ లో



గన్నేరువరంలో..



గన్నేరువరం ఠాణాలో..



గన్నేరువరంలో బీజేపీ నాయకుల ఆధ్వర్యంలో..



గన్నేరువరం నాయకుల ఆధ్వర్యంలో..



మక్త గ్రామపంచాయతీలో

## జాతీయ జెండాకు పెయింటర్ గౌరవ వందనం




**శెనార్తి మీడియా, శంకరపట్నం :**

శంకరపట్నం మండలం మొలంగూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం హృదయాన్ని తాకే ఘటన చోటుచేసుకుంది. 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు కంకణాల నీరజ జాతీయ జెండాను ఆవిష్కరించి గీతాలాపన చేస్తుం డగా, పాఠశాల భవనానికి పెయింట్ వేస్తున్న కనకం చంద్రశేఖర్ పనులు నిలిపివేసి జాతీయ జెండాకు గౌరవ వందనం చేశాడు. దేశభక్తిపై ఉన్న గౌరవాన్ని చాటిచెప్పాడు.

## మైలారం పాఠశాలలో మినీ వాటర్ ప్లాంట్ ప్రారంభం



**శెనార్తి మీడియా, గన్నేరువరం :**

గన్నేరువరం మండలం మైలారం గ్రామం లోని ప్రాథమికొన్నత పాఠశాలలో సోమవారం గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్రాంత ప్రధానోపాధ్యాయులు కీ.శే. ముత్యాల వీరారెడ్డి జ్ఞాపకార్థంగా ఎం జె ఆర్ యువ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ముత్యాల జగన్ రెడ్డి పాఠశాలలో మినీ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేశారు. ఈ వాటర్ ప్లాంట్‌ను మండల విద్యాధికారి రామయ్య, మండల సబ్ ఇన్స్పెక్టర్ నరేందర్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. విద్యార్థులకు మంచినీటి సౌకర్యం కల్పించడం ప్రశంసనీయమని వారు అభిప్రాయపడి, దాత ముత్యాల జగన్ రెడ్డి దాతృత్వాన్ని కొనియాడారు.

## ముత్తారం లో ఎరువుల విక్రయ కేంద్రం ప్రారంభం

### తొలి బస్తా కొనుగోలు చేసిన సర్పంచ్ మారవేణి రాజయ్య యాదవ్



**శెనార్తి మీడియా, శంకరపట్నం :**

శంకరపట్నం మండలం ముత్తారం గ్రామంలో తాడికల్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో సోమవారం ఎరువుల విక్రయ కేంద్రాన్ని ప్రారంభించా రు. మాజీ చైర్మన్ కేతిరి మధుకర్ రెడ్డి కాంగ్రెస్ నాయకులతో కలిసి కేంద్రాన్ని ప్రారంభించారు. తొలి యూరియా బస్తాల ను గ్రామ సర్పంచ్ మారవేణి రాజయ్య యాదవ్ కొనుగోలు చేశారు. ఈ సంద ర్భంగా మాజీ జెడ్పిటిసి బత్తిని శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ రైతులకు యూరియా కొరత లేకుండా ముందస్తుగా అందు బాటులోకి తీసుకురావడం సంతోషకరమని తెలిపారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గోపగోని బసవయ్య గౌడ్, శేషాచార్యులు, ఉప్పుగళ్ళ మల్లారెడ్డి, తిరుపతి, గట్టు శ్రావణ్, గాజుల మహేష్, రాయిని రమేష్, సి ఓ వీరస్వామి పవన్, మారవేణి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టులపై దాడులను ఖండిస్తూ రాస్తారోకో



**శెనార్తి మీడియా, శంకరపట్నం :**

జర్నలిస్టులపై జరుగుతున్న దాడులను నిరసిస్తూ శంకరపట్నం మండల దాడుల వ్యతిరేక కమిటీ ఆధ్వర్యంలో సోమవారం హుజరాబాద్–కరీంనగర్ ప్రధాన రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. జర్నలిస్టులపై దాడులను ఖండించాలని, జర్నలిస్టుల ఐక్యత వర్ధిల్లాలని నినాదాలు చేస్తూ ప్లాకార్డులతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా కమిటీ కన్వీనర్ దేవునూరి రవీందర్ మాట్లాడుతూ మహబూబాబాద్ జిల్లా గార్ల మండల కేంద్రంలో వార్త రాసినందుకు జర్నలిస్ట్ సోమయ్యపై దాడి చేయడం దారుణమని విమర్శించారు. ఇలాంటి దాడులు ప్రజాస్వామ్యానికి ప్రమాదమని పేర్కొన్నారు. నిరసనలో పాల్గొన్న జర్నలిస్టులను పోలీసులు విరమింపజేశారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్య క్షుడు కొరెం శ్రీనివాస్ రెడ్డి, గౌరవ అధ్యక్షుడు గోపు శ్రీనివాస్ రెడ్డి, టీయూడబ్ల్యూజే మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కొరిమి వెంకటస్వామి, మండల ప్రధాన కార్యదర్శి బూర్ల వెంకటేష్, కోశాధికారి గొర్ల అనిల్, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.





## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

### జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన కలెక్టర్

**శెనార్తి మీడియా, కరీంనగర్ :** భారత గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ మైదానంలో రిపబ్లిక్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం పోలీసుల నుండి గౌరవ వందనం స్వీకరించారు. వివిధ శాఖల ద్వారా జిల్లాలో అమలవుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు, సాధించిన ప్రగతి గురించి తన ప్రసంగం ద్వారా తెలియజేశారు. పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం, అదనపు కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, లక్ష్మి కిరణ్, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయి ఆయా శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా అధికారులు, పుర ప్రముఖులకు కలెక్టర్ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఉత్తమ సేవలు అందించిన ఉద్యోగులకు ప్రశంసాపత్రాలు బహూకరించారు. వివిధ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాల్స్ ఆకట్టుకున్నాయి.

**ఉత్సాహభరితంగా చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు**

రిపబ్లిక్ డే వేడుక సందర్భంగా చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆహుతులను అలరింపజేశాయి. బాలబాలికలు అందరూ ఏకరూప దుస్తులు ధరించి తమ అభినయంతో అలరింపజేశారు. జాతీయ సమైక్యతా భావం పెంపొందేలా దేశభక్తి గేయాలు ఆలపిస్తూ నృత్య ప్రదర్శనలతో అందరి దృష్టిని ఆకర్షించారు. ఉత్తమ సేవలు అందించిన ఉద్యోగులకు కలెక్టర్ ప్రశంసా పత్రాలు అందజేశారు. దివ్యాంగులకు సహాయ ఉపకారణాల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ వేడుకల్లో అధికారులు, స్వాతంత్ర్య సమరయోధులు, ప్రజలు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు. అంతకుముందు క్యాంపు ఆఫీసులో, కరీంనగర్ క్లబ్లో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మువ్వన్నెల జెండా ఆవిష్కరించారు.

**కలెక్టరేట్లో..**

కలెక్టర్ కార్యాలయంలో అడిషనల్ కలెక్టర్ లక్ష్మీ కిరణ్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఆర్డీవో మహేశ్వర్, ఏవో సుధాకర్, గెజిటెడ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు కాళీ చరణ్, నాన్ గెజిటెడ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డి, ఉద్యోగ సంఘాల నాయకులు, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.




## కరీంనగర్ పోలీస్ కమిషనరేట్‌లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు







**శెనార్తి మీడియా, కరీంనగర్ :** కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ కేంద్రంలో భారత 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు సోమవారం అత్యంత వైభవంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా కమిషనరేట్ కార్యాలయ ఆవరణలో దేశ భక్తి స్ఫూర్తి వెల్లివిరిసింది. కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం కమిషనరేట్ కేంద్రంలోని క్వార్టర్స్ గార్డ్స్ మరియు సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ వద్ద జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, గౌరవ వందనం స్వీకరించారు. సి.పి.ఓ కార్యాలయం: కమిషనరేట్ పరిపాలన కార్యాలయం (CPO) వద్ద అడిషనల్ డిసిపి (అడ్మిన్) వెంకటరమణ త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ.. రాజ్యాంగం కల్పించిన హక్కులు, బాధ్యతలను ప్రతి ఒక్కరూ గౌరవించాలని, ప్రజలకు మెరుగైన సేవలందించడంలో పోలీసులు ఎల్లప్పుడూ ముందుంటారని పేర్కొన్నారు. శాంతి భద్రతల పరిరక్షణలో ప్రతి అధికారి, సిబ్బంది అంకితభావంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ వేడుకల్లో కమిషనరేట్‌కు చెందిన పలువురు పోలీసు ఉన్నతాధికారులు, మినిస్టీరియల్ విభాగం అధికారులు, సిబ్బంది మరియు ఇతర పోలీస్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు. అందరూ ఒకరికొకరు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

## వైభవంగా అనఘాష్టమి వేడుకలు



**శెనార్తి మీడియా, కరీంనగర్ :**

కరీంనగర్ నగరంలోని చైతన్యపురి కాలనీలోనీ శ్రీ బగళ ప్రత్యంగిరా అనుగ్రహ పీఠం ఆధ్యాత్మిక శోభతో విరాజిల్లింది. బ్రహ్మశ్రీ శశికాంత్ శర్మ దహోగం సత్యానందనాథ దీక్షానామాంకితులు గురూజీ పర్యవేక్షణలో అనఘాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకుని శ్రీ అనఘాదేవి సమేత దత్తాత్రేయ స్వామి వారికి అత్యంత ఘనంగా పూజలు నిర్వహించారు. స్వామివార్లకు పంచామృతాలతో విశేష అభిషేకాలు నిర్వహించారు. అనఘాష్టమి వ్రతం: లోక కళ్యాణం కోసం, భక్తుల సౌభాగ్యం కోసం గురూజీ ఆధ్వర్యంలో సామూహిక అనఘాష్టమి వ్రతాన్ని భక్తిశ్రద్ధలతో పూర్తి చేశారు. అనంతరం స్వామివారికి ధూప, దీప, నైవేద్యాలు సమర్పించి మహా మంగళహారతి ఇచ్చారు. ఈ సందర్భంగా శశికాంత్ శర్మ గురూజీ మాట్లాడుతూ, అనఘాష్టమి వ్రతం ఆచరించడం వల్ల కుటుంబంలో సుఖశాంతులు చేకూరుతాయని, ముఖ్యంగా గ్రహ దోషాలు తొలగి దత్తాత్రేయుని అనుగ్రహం లభిస్తుందని పేర్కొన్నారు. ఈ వేడుకల్లో స్థానిక భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

## శిశుమందిర్ లో ఘనంగా గణతంత్ర వేడుకలు




**శెనార్తి మీడియా, కరీంనగర్ :** స్థానిక సరస్వతీ శిశు మందిర్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ కరినగర్ లో 77 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ 100 సంవత్సరాలు పూర్తి చేసుకుని వందేమాతరం 150 వ వార్షికోత్సవం పూర్తి చేసుకున్న తరువాత 77 వ గణతంత్ర దినోత్సవం దేశమంతా ఘనంగా నిర్వహించుకుంటున్న వేళ శిశు మందిర్ లో రంగ రంగ వైభవంగా రిపబ్లిక్ డే ఉత్సవాలు నిర్వహించడం జరిగింది. పర్యావరణాన్ని కాపాడుకోవాలి, కుటుంబాన్ని రక్షించుకోవాలి, సామజిక సమరసతను పాటించాలి, పౌరులు తమ విధులను బాధ్యతయుతంగా నిర్వర్తించాలని ఈ సందర్భంగా సందేశం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కన్న కృష్ణ జిల్లా ఆర్య వైశ్య సేవా సంఘం అధ్యక్షులు, జిల్లా BJP ఉపాధ్యక్షులు పతకావిష్కరణ గావించి విద్యార్థులతో మాట్లాడుతూ శిశు మందిరాలలో ఉండే క్రమశిక్షణ, దేశ భక్తిని కొనియాడారు. కొత్తూరి ముకుందం పాఠశాల సహ కార్యదర్శి దేశం యొక్క గొప్పదనాన్ని తెలియజేసారు. విద్యార్థులు ప్రదర్శించిన దేశభక్తి, దైవభక్తి సంబంధించిన ప్రదర్శనలు అందరినీ ఆనందింపజేశాయి. ఇట్టి కార్యక్రమంలో పాఠశాల కార్యదర్శి ఇంజనీర్ కోల అన్నారెడ్డి, చందా సుధాకర్, రిటైర్డ్ SRSP సూపరింటెన్డెంట్, డాక్టర్ నాళ్ల సత్య విద్యాసాగర్, దంత వైద్యులు, బొజ్జ రాజు, సాయినగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు VHP – నగర ఉపాధ్యక్షులు, తణుకు మహేష్ – చార్టర్డ్ అకౌంటెంట్, పోలు సత్యనారాయణ, తాటి రాజేశ్వర్ రావు, రిటైర్డ్ టీచర్, ఎలగందుల సత్యనారాయణ విద్యాపీఠం పాలక మండలి సభ్యులు తదితరులు పాల్గొన్నారు. అని పాఠశాల ప్రధానాచార్యులు సముద్రాల రాజమౌళి తెలియజేసారు.